# పారిశుద్ధ్య కార్మికులకు పరిశుభ్రత కిట్లను అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లీ జులై 19 వాస్తవ తెలంగాణ న్యూస్** కూకట్ పల్లీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందజేసిన కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పారిశుధ్య కార్మికులు ఉంటారు అనడంలో అతి శయోక్తి లేదని వారు కూడా ఆయురారోగ్యాలతో ఉంటేనే అందరం బాగుంటామని వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఈ కిట్లను అందజేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , ఎస్ ఎస్ మానో రెడ్డి, ఎస్ ఆర్ పి వినయకాంత్ , ఎస్ ఎఫ్ వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి పూర్వికులుచేనేత కార్మికులు ఆచరించిన పద్ధతి ప్రకారమే ప్రస్తుత

**పద్మశాలి కుల బాంధవులు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు**





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో తేది 19.7.2025 రోజు ఆషాడ మాసం దుర్గా భవానిమాత జాతర పురస్కరించుకొని గ్రామ పెద్దలు ప్రజలు నిర్ణయించినటువంటి వేడుక లో అలనాటి పూర్వికులు చేనేత కార్మికులు మగ్గం పనితో తయారు చేసినటువంటి పద్ధతి ప్రకారమే అమ్మవారి జాతరలో పద్మశాలి కుల బాంధవులు ( చేనేత) ల సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయం నుండి ప్రారంభమై అమ్మవారికి పట్టు వస్త్రాలు ఊరేగింపు తో వచ్చి సమర్పించుకోవడం జరుగుతుందన్నారు

# సురారంలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం విలేజ్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది.పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం. పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# వినాయక దేవాలయం భూమిలో ప్రహరీ గోడ నిర్మాణంపై.. భక్తులు ఆగ్రహం



**కూకట్ పల్లీ జులై 19 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ సర్కిల్** కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనబడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి వెంటనే భూముల అమ్మకాని నిలిపివేయాలని వినాయక దేవాలయ భక్తులు కాలనీవాసులు, శనివారం ధర్నా చేపట్టారు .

# నేడు ఆదిత్య నగర్ కమిటీ హాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం




**కూకట్ పల్లీ జులై 19 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లీ సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రసాద్ హాస్పిటల్స్ వారి సహకారంతో నేడు జూలై 20వ తేదీ ఆదివారం ఆదిత్య నగర్ కమిటీ హాల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమయం ఉదయం 7:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 వరకు కొనసాగుతుందన్నారు. ఈ శిబిరంలో ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు జనరల్ ఫిజీషియన్, గుండె నిపుణుల , ఎముకల వైద్యులు, కంటి వైద్య నిపుణులు, దంతల వైద్యులు , చిన్నపిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు, ఈ శిబిరంలో పరీక్షలు చేసి తగిన సూచనలు చేస్తారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలనరు.

# వారసంతస్థలము మాయం, ఒకేఒక నాయకుని వలయంలోదహెగాం ప్రభుత్వ, పట్టా,భూములు కబ్జాలు

**- రక్షణ ఏది??గ్రామస్తులఆరోపణఆవేదన.**



**దహెగాం:జులై 19**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం దహెగాం మండలం లో ఒకే ఒక నాయకుడు ప్రభుత్వభూములు, పట్టా భూములు కబ్జాలు చేస్తూ నానా అరాచకాలు, దౌర్జ్యనలు, రౌడీజం, గుండాజం చేస్తూ మండలం లో సామాన్య బీద ప్రజలను బయ బ్రాంతులకు గురిచేరస్తూప్రజలను హింసిస్తున్నరాని భూబాధితులు సూరన్న టీవీ మీడియాను ఆశ్రయించి వారి బాధలను కంటి తడి పెడుతూ వివరించారు. వారు మాట్లాడుతూ దహెగాం మండలం ప్రజలు ఒకేఒక నాయకుని వల్ల మండలం అభివృద్ధి జరుగడం లేదని, దేవాదాయ భూములు, ప్రభుత్వం భూములు, బీద ప్రజల పట్టా భూములు, అంగడి బజారుభూమి, పీర్ల ముస్లిమ్ ల స్థలము, హెల్త్ సెంటర్భూమి, పలు రకాల భూములు చట్టాన్ని చుట్టంగా వాడుకొని ప్రజలను భయపెట్టి కబ్జాలు చేసుకున్నారని భూబాధితులు తెలిపారు. అనంతరం అంగడి భూమి అంగుళం భూమిలేకుండా అక్రమ నిర్మాణలు చేపట్టారని, ఒక నాయకుడు నిర్మాణాలు చేపట్టి అద్దెకు ఇస్తూ ప్రభుత్వ అదయానికి గండి కొడుతూ సంపాదించుకుంటున్నారని, కబ్జకోరునివలన దహెగాం మండలంపూర్తిగా నాశనం అయిందని ఆరోపణలు చేస్తూ వాపోయారు.కార్యదర్శిని వివరణ కోరగా నా పిరియడ్లో కబ్జాలు కాలేదని ఉన్న స్థలము కాపాడుతున్నానని, ఏమైనా పొరపాటు జరిగితే తహసీల్దార్ కు చెప్పండి అన్నారు. తహసీల్దార్ కు చరవాణి ద్వారా సంప్రదించగస్పందించలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూకబ్జా బకాసురునిపై చర్యలు తీసుకోని బూబాధితులకు న్యాయం చేయాలని, భూబాధితులు,జర్నలిస్ట్ సూరన్నప్రభుత్వాన్ని వేడుకొంటూ ఒక వేళ న్యాయం చేయని యెడల దహెగాం మండలంలోహైదరాబాద్ నుండి 100మంది జర్నలిస్టులు వచ్చి తమకు న్యాయంకోసం పోరాడుతామని అన్నారు. యువకుల్లు మేలుకోండి, ప్రశ్నించండి నిలదీయండి అని సూచించారు. ఈ కార్యక్రమంఒక లోనాయకుని వలయంలో చిక్కుకున్న భూబాధితులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**:-ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**





**జుక్కల్:జులై 19**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'వన మహోత్సవం2025 కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున పెద్ద కొడప్గల్ మండలం జగన్నాథపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు

# కార్మేల్ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు



**మద్నూర్: జూలై 19, ఆర్టీఐ నిఘా న్యూస్:**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని కార్మేల్ పాఠశాలలో శనివారం రోజున బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనం ఎత్తుకొని పోతు రాజుల వేషాధారణలో విద్యార్థులు పండుగ ఉత్సవం జరుపుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేపట్టారు. విద్యార్థులు బోనాల పాటలతో నృత్యాలు చేసి సందడి చేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బంటువార్ మనోజ్, మధుసూదన్ వ్యాస్, హన్మంత్ రావ్,వీరేశం ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ద గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**అల్మాస్గూడ 19 జూలై**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా, శ్లోక ద గ్లోబల్ స్కూల్ అల్మాస్ గూడ శాఖ ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో బోనం ఊరేగింపు, పాటలు, నృత్యాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల ఉత్సవాల్లో స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజనశ్రీ, ప్రిన్సిపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతశయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో ఈ వేడుక ఎంతో జ్ఞాపకాలతో పూర్తయింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే రైతులకు తిప్పలు

**-గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉంది**

**-నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.**



**నర్సంపేట: 19 జూలై** వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గంలో పలు ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వార్త ప్రకటనలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని, రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు. సహకార సంఘం, వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని, అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.ద

# జన్నారం: మహిళ ఆత్మహత్యాయత్నం



**జన్నారం: జూలై 19,** మహిళ ఆత్మహత్యాయత్నంజన్నారం మండలానికి చెందిన ఎండి సీమ ఇండికా ఈజీ కలర్ షాంపూ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అనూష శనివారం తెలిపారు. పొలం గట్టుపై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు 100 డయల్ కు ఫోన్ చేసింది. 108 లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం లక్షరిపేటకు తీసుకెళ్లారు. భూమి విషయంలో కొన్ని రోజులుగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నట్లు ఆమె ఆరోపించింది.–

# మిస్టర్ సోల్జియర్ చిత్రం ట్రైలర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర.



**పార్వతిపురం మన్యం జిల్లా** పార్వతీపురం : బాలాజీ దర్శకత్వంలో రూపొందించిన మిస్టర్ సోల్జియర్ సినిమా ట్రైలర్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం ఆవిష్కరించారు. పార్వతిపురం సిఎస్ఎన్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్ర నిర్మాణాలకు కావలసిన అద్భుత లొకేషన్స్ పార్వతీపురంలో ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పారని వెల్లడించారు. పార్వతీపురంలో సినిమాలు తీస్తే తప్పక విజయవంతం అవుతుందని తెలిపారు. సోల్జియర్ సినిమా యువతను దేశభక్తి వైపు మళ్ళిస్తుందని ఆకాంక్షించారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లోని కుటుంబాల్లో ఒకరు ఇంటికి ఒకరు దేశానికి అనే నానుడి ఉందని ఆ విధంగానే దేశ సేవలో ఆ రాష్ట్రాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో ఉంటారని తెలిపారు. అయితే కొన్ని రాష్ట్రాల్లో యువకులు సైన్యంలో చేరేందుకు ఆసక్తి చూపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. సైనికులకు వివాహాలు త్వరగా జరగవని, ప్రమాదాలు జరుగుతాయనే భావన ఎక్కువగా ఉందని అది తప్పుడు అభిప్రాయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెరగాలని అదే భారతదేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతుందని వెల్లడించారు. మిస్టర్ సోల్జియర్ సినిమా తర్వాత తెలుగు రాష్ట్రాల యువకుల్లో మార్పు వస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయప్రకాష్ నారాయణ, కోరాడ నారాయణరావు, గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణు, రాపాక అనంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనివారం మంచిర్యాలలో మడలేశ్వర స్వామి బోనాల జాతర



**మంచిర్యాల : జూలై 19, ఆర్టిఐ నిఘా న్యూస్:** మడలేశ్వర స్వామి బోనాల జాతరను మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్, పోషం తెలిపారు. విశ్వనాథ ఆలయం వద్దకు రజక కుటుంబం నుంచి బంగారు బోనంతో చేరుకుని అక్కడ నుంచి మడలేశ్వరాలయం వరకు బోనాలతో ఊరేగింపుతో వస్తారన్నారు. ఆలయం వద్ద పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాజరుకానున్నారని తెలిపారు.

# బొలెరో వాహనంలో పశువుల అక్రమ రవాణాప్.

**- పోలుసుల ఆధ్వర్యంలో పట్టివేత.**




**బెజ్జూర్:జులై 19,**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వెళు న్నటువంటి రెండు బొలెరో వాహనాలను చెక్ చేయగా ఒక్కొక్క దాంట్లో ఐదు ఐదు మొత్తం 10 పశువులు నింపుకొని తీసుకు వెళు తుండగా పోలీసు వారు పట్టుకోవడం జరిగిందని,.బొలెరో లో ఉన్న ఎడ్లు కు ఎటువంటి వెటర్నరీ డాక్టర్,గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా తీసుకు వెళుతున్నారని గుర్తించారు. పెంచికల పెట్ మండలం నుంచి చేడ్వాయి గ్రామానికి తీసు పోతున్నారు అని గుర్తించి కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేస్తున్నట్లు బెజ్జూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎండి సర్దార్ పాషా తెలిపారు.

